క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ఖోక్యానాయక్ తండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ హైమావతి

తిరుమలగిరి : ఖోక్యానాయక్ తండాలో ఉపాధి హామీ పథకం కింద రూ.5 లక్షల నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ ధరావత్ హైమావతి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామంలో మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ధరావత్ రంగమ్మ, కార్యదర్శి ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల పరామర్శ, సంతాపం



నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన బీజేపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు నల్లు దుష్యంత్‌రెడ్డి తండ్రి నల్లు చంద్రారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో సోమవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, అసెంబ్లీ కోకన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్‌రావు, జిల్లా కార్యదర్శి మేడెబోయిన యాదగిరి, బీజేవైఎం యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షుడు శ్యాం తదితరులు నివాళులర్పించి సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, పాక వీరేష్‌యాదవ్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు అంగోతు శ్రీనివాస్‌నాయక్, జిన్నె అశ్విన్, వెంకన్న, సత్తయ్య ఉన్నారు.

వివిధ పార్టీల నాయకులు..

చంద్రారెడ్డి భౌతికకాయానికి జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, అర్వపల్లి దేవస్థాన మాజీ చైర్మన్ బొడ్డు రామలింగయ్య, గానుగుబండ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి నివాళులర్పించి సంతాపం తెలిపారు. వారి వెంట లొడంగి లింగరాజు, మెండె సురేష్, అర్జయ్య, రాము, చిరంజీవి ఉన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

నడిగూడెం : నడిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు అత్యవసరంగా మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ యం.యర్రయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండో విడత గొర్రెల పంపిణీపై అవగాహన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యుడు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని ఆయన కోరారు.

నేటి నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెంలో అంబేడ్కర్ జయంతి, విగ్రహావిష్కరణ సందర్భంగా మంగళవారం నుంచి మూడు రోజుల పాటు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామానికి చెందిన యువజన సంఘాల నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు రూ.200 ఎంట్రీ ఫీజు చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ బహుమతి రూ.10,016, ద్వితీయ, తృతీయ, చతుర్థ బహుమతులు వరుసగా రూ.7,016, రూ.5.016, రూ.4,016ల నగదు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 12న మహిళలకు గ్రామస్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

'ఇంటింటికీ సీపీఐ' పోస్టర్ విడుదల

గరిడేపల్లి : బీజేపీ హటావో- దేశ్‌కి బచావో అనే నినాదంలో ఈనెల 14వ తేదీ నుంచి మే 14 వరకు సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టబోయే ఇంటింటికీ సీపీఐ కార్యక్రమ పోస్టర్‌ను సోమవారం మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకుడు త్రిపురం సుధాకర్‌రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యవర్గ సభ్యుడు యడ్ల అంజిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తిరుపతయ్య, ఈద మధు, లింగరాజు, శ్రీనివాస్, కోణారెడ్డి, సైదులు, గురవయ్య పాల్గొన్నారు.

కానూరి వెంకటేష్‌కు నివాళి

గరిడేపల్లి : ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకే ప్రజా కళలు అని అరుణోదయ జిల్లా నాయకుడు గుండు నగేష్ అన్నారు. సోమవారం వెలిదండలో అరుణోదయ వ్యవస్థాపకుడు కానూరి వెంకటేష్‌రావు 8వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అరుణోదయ జిల్లా నాయకుడు అదురు శ్రీను, మేకల కనకరావు, వీసాల వెంకటేశ్వర్లు, రాజు, తిరుపతయ్య, సైదులు, గోపి, మల్లయ్య, అశోక్, శివ, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్షల్లో 'ఆదర్శం'

- పసునూరు మోడల్‌స్కూల్ నుంచి ఎన్‌ఎంఎంఎస్‌కు ఏటా విద్యార్థుల ఎంపిక
- ఎంపికైన వారికి ప్రతి ఏడాది రూ.12వేల స్కాలర్ షిప్



స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ రమేష్

నాగారం : కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే ఎన్‌ఎంఎంఎస్ ప్రతిభా పరీక్షలో మండలంలోని పసునూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుండా, వారిలో చైతన్యం నింపి ఉన్నత విద్య దరిచేరేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఎన్‌ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్) పరీక్షను నిర్వహిస్తోంది. ఎనిమిదో తరగతి చదివే విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులు. ఎనిమిదో తరగతి చదివే విద్యార్థులు పరీక్షలో ఉత్తమ ప్రతిభ చూపి ఎన్‌ఎంఎంఎస్ స్కారల్ షిప్‌కు ఎంపికై తే వారికి నాలుగేళ్ల పాటు (తొమిదో తరగతి నుంచి ఇంటర్) వరకు ప్రతి సంవత్సరం రూ.12,000 చొప్పున మొత్తం రూ.48,000లు కేంద్ర ప్రభుత్వం ద్వారా సాయం అందుతుంది. మండల పరిధిలోని పసునూర్ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు గత నాలుగేళ్లుగా ప్రతి సంవత్సరం ముగ్గురు నుంచి నలుగురు విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌ను సాధిస్తున్నారు. జాతీయ స్థాయిలో జరిగే పోటీ పరీక్షల్లో గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాణిస్తుండటం హర్షించదగిన విషయం.

ప్రత్యేక తరగతులు..

పాఠశాలలోని రెగ్యులర్ తరగతులతో పాటు వివిధ పోటీ పరీక్షల్లో విద్యార్థులు రాణించడానికి ఉపాధ్యాయ బృందం కృషి చేస్తోంది. పోటీ పరీక్షల్లో ఎటాంటి తప్పిదాలు చేయకుండా ముందస్తు సూచనలు చేస్తున్నారు. పోటీ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌పై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణతో నెలల పాటు సాధన చేయిస్తున్నారు. ప్రశ్నల సాధన, ఓఎంఆర్‌షీట్లు నింపే విధానంపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ ఏడాది 2022-23లో నిర్వహించిన ఎన్‌ఎంఎంఎస్ పోటీ పరీక్షలో మోడల్‌స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు స్కారల్‌షిప్‌కు ఎంపికై నారు. అలాగే 2021-22లో ముగ్గురు విద్యార్థులు ఎంపిక కాగా ఇప్పటి వరకు పాఠశాల నుంచి 18 మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌ను సాధించారు. అలాగే గతంలో బాసర ట్రిపుల్ ఐటీకి మోడల్‌స్కూల్ నుంచి ఏడుగురు విద్యార్థులు ఎంపికైనారు.

ప్రతి రోజూ సాధన



ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్ షిప్ కోసం నిర్వహించే పరీక్ష కోసం ప్రతి రోజూ సాధన చేశాను. సబ్జెక్టుల వారీగా ప్రతిరోజు ఉపాధ్యాయులు విపులంగా చెప్పడంతో పాటు ప్రత్యేక బోధన ఉపయోగపడింది.

- జి.అభినయ, ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థిని

ఉపాధ్యాయులు ప్రోత్సాహం అందించారు



ఎన్‌ఎంఎంఎస్ ఉపకార వేతనానికి ఎంపికయ్యేలా ఉపాధ్యాయులు ప్రోత్సాహం అందించారు. ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. పోటీ పరీక్షలో వచ్చే అంశాలు, సిలబస్‌పై అవగాహన కల్పించారు.

- షేక్.అస్లాతబసుమ్, విద్యార్థిని, పసునూర్, మోడల్‌స్కూల్

ఆరోగ్యలక్ష్మిని సద్వినియోగం చేసుకోవాలి



అక్షరాభ్యాసం చేయిస్తున్న కౌన్సిలర్

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతల సంక్షేమానికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య లక్ష్మి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. సోమవారం 45వ వార్డులో నవత ట్రాన్స్‌పోర్టు సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించి మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు సరైన పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లలకు పాలు సరిగా అంది ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణిగా నమోదైన నాటి నుంచి డెలివరీ అయ్యే వరకు ఆకుకూరలు, పప్పు, గుడ్లు, పాలు, తృణధాన్యాలతో పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్‌ఎస్ నాయకులు గండూరి కృపాకర్, అంగన్వాడీ టీచర్ పెద్దిరెడ్డి మల్లేశ్వరి, గర్భిణులు, బాలింతలు కావేరి, స్వరూప, త్రివేణి, నాగేశ్వరి, సంఘవి, మధులత, దివ్య, నవనీత, శ్రీలక్ష్మి, మానస, టీఆర్‌ఎస్ నాయకులు సంగిశెట్టి వెంకటేష్, కళ్యాణ్ పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనాల పరిశీలన



పల్లె ప్రకృతి వనాలను పరిశీలిస్తున్న డివిజనల్ పంచాయతీ అధికారి సాంబరెడ్డి

సూర్యాపేట రూరల్ : పల్లె ప్రకృతి వనాలను సంరక్షించాలని డివిజనల్ పంచాయతీ అధికారి సాంబరెడ్డి అన్నారు. సోమవారం టేకుమట్ల గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. వేసవికాలం దృష్ట్యా ప్రతి ఒక్కరూ మొక్కలకు నీటిని అందించి సంరక్షించాలని సూచించారు. మొక్కలు చనిపోయిన ప్లేస్‌లో కొత్త మొక్కలు పెట్టాలని, రాబోయే సంవత్సరంలో హరితహారం కార్యక్రమానికి మొక్కలను సిద్ధం చేయాలని అన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. ఎప్పటికప్పుడు మురుగు కాలువల పూడిక తీయాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. వర్మీ కంపోస్టును పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ పిండిగ పద్మ నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి



ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

మద్దిరాల : ప్రతి సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సరోజ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో ఆయా శాఖల అధికారులు పాల్గొని కలెక్టరేట్ నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తున్నట్లు తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రజావాణిలో ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వికాస్ పాటిల్, హార్టికల్చర్ అధికారి స్రవంతి, ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్, ఏపీఎం మైసయ్య, ఎంపీఓ రాజేష్, ఏపీఓ గుండు వెంకన్న, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు యుగేందర్

పెన్‌పహాడ్ : అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ అన్నారు. సోమవారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని దుబ్బతండా, మేగ్యాతండా గ్రామాల్లో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ నెలలో మండల స్థాయిలో నిర్వహించే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మామిడి అంజయ్య, బీమ్లా, జేతునాయక్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి మిల్లర్లను కాపాడే ప్రయత్నం



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

ఆత్మకూర్ (ఎస్) : కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకుండా, అవినీతికి పాల్పడిన మిల్లర్లను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం నెమ్మికల్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 20 రోజులుగా వరి కోతలు ప్రారంభమయ్యాయని, ఏ గ్రామానికి వెళ్లినా రైతులు రోడ్లు, కల్లాల్లో వరి రాశులు పోశారన్నారు. అయినా ప్రభుత్వం నేటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, కుమ్మక్కై జిల్లాలో 11వందల కోట్ల సీఎంఆర్ ధాన్యంలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ మిల్లర్లకు లాభం చేకూర్చేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే డీఆర్‌డీఏ, వ్యవసాయ, సివిల్ సప్లయ్, డీసీఎంఎస్ తదితర శాఖలతో సమీక్ష జరపాల్సి ఉండగా నేటికీ జరపలేదని అన్నారు. కోసిన ధాన్యం ఎక్కడ పోయాలో తెలియక రైతులు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య, ఎండీ అస్లాం, సంద్యాల సైదులు, వీరేందర్, పాటి కరుణాకర్‌రెడ్డి, గిరి, పాపయ్య, సుందరయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా సీఎం సహాయ నిధి



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, ఎంపీపీ

కోదాడ : ఆపదలో ఉన్న పేదవారికి సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మునగాల, నడిగూడెం మండలాలకు చెందిన 206 మంది లబ్ధిదారులకు 96 లక్షల 67 వేల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ఇబ్బందుల్లో ఉన్న వారికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నడిగూడెం ఎంపీపీ జ్యోతి మధుబాబు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

భోజన వసతి ఏర్పాటు అభినందనీయం



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న నాయకులు

కోదాడ : కోదాడ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు బహుజన సమాజ్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్ భోజన వసతి ఏర్పాటు చేయడం అభినందనీయమని సీపీఎం నాయకులు అన్నారు. సోమవారం గ్రంథాలయాన్ని సందర్శించి పిల్లుట్ల శ్రీనివాస్‌ను అభినందించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం.ముత్యాలు, డీవైఎఫ్ఐ నాయకులు నరసింహారావు, బీఎస్పీ నాయకులు చింతల రమేష్, జ్యోతి, సోమయ్య, గురవయ్య పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు చూపించాలని వినతి

హుజూర్‌నగర్ : రెవెన్యూ అధికారులు పట్టాలిచ్చిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు చూపించాలని బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దేశగాని సాంబశివగౌడ్ కోరారు. మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చిన వారికి స్థలాన్ని చూపించాలని కోరుతూ సోమవారం ఆర్డీఓ వెంకారెడ్డికి బీఎస్పీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూరుగడ్డలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 15, 16లలో గతంలో రెవెన్యూ అధికారులు 186 మందికి ఇళ్ల స్థలం పట్టాలు ఇచ్చారని తెలిపారు. కానీ ఆ లబ్ధిదారులకు స్థలం చూపకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లబ్ధిదారులు ఇళ్లు కట్టుకునేందుకు స్థలాలు చూపాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా, నియోజకవర్గ నాయకులు సీహెచ్.రవికుమార్, బి.సుబ్బుగౌడ్, కె.నరసింహారావు, మంద రవి, రమణ, హుస్సేన్, కరుణాకర్, నాగుల్ బి.గోపి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష



తుంగతుర్తిలో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహిస్తున్న తహసీల్దార్



నాగారంలో..



నూతనకల్‌లో..



అర్వపల్లిలో..

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలని తహసీల్దార్ రాంప్రసాద్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఐకేపీ కేంద్రాల వద్ద విద్యుత్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం, టెంట్లు, ప్యాడీ క్లీనర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఐకేపీ నిర్వాహకులు 17శాతంలోపు తేమ ఉండేలా చూడాలని, తూకాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఏఓ బాలకృష్ణ, ఏపీఎం నర్సయ్య, సీఈఓ వెంకటేశ్వర్లు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

నాగారం : ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మహిళా సమైఖ్య కార్యాలయంలో ఐకేపీ నిర్వాహకులకు ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్లను ప్రారంభిస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లల్లో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఓ గణేష్, ఏపీఎం ఆనంద్, ఏఈఓలు రమ్యతేజ, వసిమా, సాయిరాజ్, సీసీ రామయ్య, ఐకేపీ నిర్వాహకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై శిక్షణ

అర్వపల్లి : యాసంగి సీజన్‌కుగాను వరి ధాన్యం కొనుగోళ్లపై సెర్ఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ప్యాక్స్ కమిటీ సభ్యులకు సోమవారం సెర్ఫ్ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్లు, బిల్లుల చెల్లింపు, కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై తహసీల్దార్ పి.యాదగిరిరెడ్డి సభ్యులకు అవగాహన కల్పించారు. ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఆర్.శశిధర్‌రెడ్డి, ఏపీఎం మల్లేష్, ఏఈఓలు శోభారాణి, సత్యం, సీసీలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల పరిధిలోని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం కోసం సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని తహసీల్దార్ ఎండీ జమీరుద్దీన్ కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మురళీబాబు, ఏపీఎం కర్ణాకర్, సంఘబంధం సభ్యులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం



సూర్యనాయక్‌తండాలో కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



తిరుమలగిరిలోని 4వ వార్డులో కంటి పరీక్షలను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ బత్తుల శ్రీను



నూతనకల్ : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

అర్వపల్లి : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. సోమవారం సూర్యనాయక్‌తండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. 18ఏళ్లు పైబడి కంటి సమస్యలున్న ప్రతి ఒక్కరూ ఉచిత కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లునావత్ స్వాతిరవీందర్ నాయక్, ఎంపీటీసీ బిక్కునాయక్, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ చినపాక మణిరత్నం, సీహెచ్ఓ ఎల్. చరణ్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ సుజాతసంజీవనాయక్, ఏఎన్‌ఎంలు ఊర్మిళ, రమణ, ఆప్తమాలజిస్ట్ ఎ. వేణు, వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరకూ కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని 4వ వార్డు కౌన్సిలర్ బత్తుల శ్రీను కోరారు. సోమవారం 4వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యాధికారి మల్లెల వందన, సీహెచ్ఓ బిచ్చునాయక్, కోఆప్షన్ సభ్యుడు బత్తుల శ్రీధర్, వైద్యసిబ్బంది సంధ్యారాణి, ప్రవళిక, నర్సింహారెడ్డి, పూర్ణశేఖర్, విజయ్, ధనమ్మ పాల్గొన్నారు.

నూతనకల్ : కంటి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం దిర్శనపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బదావత్ రంగమ్మచక్రాధర్, ఎంపీటీసీ గాద్దుల రజితలింగరాజు, మండల వైద్యాధికారి అక్షితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

16న బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం



19వ వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలో ఈ నెల 16న నిర్వహించబోయే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని జెడ్పీటీసీ మండలపు కృష్ణకుమారిశేషు, పట్టణ అధ్యక్షురాలు ఇర్ల రోజారమణి కోరారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని 19వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆత్మీయ సమ్మేళనానికి పార్టీలోని అన్ని అనుబంధ సంఘాల నాయకులతో పాటు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఎర్రవరం పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, పోటు రంగారావు, సంగిశెట్టి గోపాల్, వేనేపల్లి యాదగిరిరావు, ప్రకాశ్ ఉన్నారు.

'పది' పరీక్ష కేంద్రాల తనిఖీ

మఠంపల్లి : మండల కేంద్రంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సోమవారం స్థానిక ఎంపీడీఓ జానకిరాములు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలోని సెయింటాన్స్ ఉన్నత పాఠశాల, వీవీ హైస్కూల్‌లో పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆయన వెంట ఎంపీఓ ఆంజనేయులు, వీఆర్‌ఏ నాగుల్‌మీరా తదితరులున్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11గంటలకు స్థానిక కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీఓ కతురోజు ఉమేష్ సోమవారం తెలిపారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు విధిగా హాజరుకావాలని కోరారు.

ప్రైవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా హరీష్

పెన్‌పహాడ్ : తెలంగాణ ప్రయివేట్ ఉద్యోగుల సంఘం (టీపీయూఎస్) మండల అధ్యక్షుడిగా మండల పరిధిలోని దూపహాడ్ గ్రామానికి చెందిన బిట్టు హరీష్‌ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండు రాంబాబుగౌడ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడికి నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో చెన్ను సుదర్శన్‌రెడ్డి, జడ అభినవ్, లక్ష్మీనారాయణ, వీరబాబు, శివయ్య, శంకరయ్య, సంతోష్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



తిరుమలగిరిలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న జీఎంపీఎస్ నాయకులు

తిరుమలగిరి : గొల్ల, కురుమలు అందరికీ రెండవ విడత నగదు బదిలీలు వెంటనే చేపట్టాలని సోమవారం జీఎంపీఎస్ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య మాట్లాడారు. ప్రభుత్వం గొల్ల, కురుమల మీద సవతి ప్రేమ చూపుతుందని అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షలు అకౌంట్‌లో వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండ అశోక్, నాయిని అంజయ్య, మల్లేష్, నర్సయ్య, బయ్యాలు, సోమనర్సయ్య, వెంకటయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

బలగం సినిమా ప్రదర్శన

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో బలగం సినిమాను సోమవారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ ఆధ్వర్యంలో ఉచితంగా ఎల్‌ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించారు. ఈ సినిమాను చూసేందుకు గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

నాగారం : మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ పసుపులేటి ప్రేమలతవెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం రాత్రి బలగం సినిమాను ప్రదర్శించారు. గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై సినిమాను వీక్షించారు.